# RAF SECTOR

## NEWS CLIP

31/03/19

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Andhra Prabha (Kadapa,AP)**

# సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమైన పోలీస్ యంత్రాంగం



పట్టణంలో పోలీస్ కవాతును నిర్వహిస్తున్న దృశ్యం

**పులివెందుల కల్చరల్, మార్చి 30 (ప్రభ న్యూస్)** :ఎన్నికల కోడ్ దృష్ట్యా. వచ్చే నెల 11వ తేదీన ఎన్నికలు జరుగనున్న సంద ర్భంలో శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు అలాగే ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటన సందర్భంగా పులివెందుల పోలీసులు డీఎస్పీ నాగరాజ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీసులు శనివారం పట్టణంలో భారీ కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పులివెందులకు వస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, అలాగే 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కూడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ కవాతును నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

Eenadu (Kadapa,AP)

# విస్తృతంగా వాహనాల తనిఖీలు

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** జిల్లా ఎస్పీ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు జమ్మలమడుగు సబ్ డివిజన్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు డీఎస్పీ కృష్ణన్ తెలిపారు. శనివారం సాయంత్రం సబ్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టామన్నారు. సుమారు వంద మంది పోలీసులతో ఆర్టీసీ బస్సులు, కార్లను సోదాలు చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం తదితర వస్తువులపై నిఘా పెట్టామన్నారు. నలుగురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు తనిఖీల్లో పాల్గొన్నారని చెప్పారు.



జమ్మలమడుగు పట్టణ శివారులో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

Andhra Jyoti (Kadapa,AP)

# నగరంలో విస్తృతంగా వాహన తనిఖీలు

- ప్రచార రథాల పత్రాల పరిశీలన
- వివిధ వాహనాల నుంచి రూ.5లక్షలు స్వాధీనం
- ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : డీఎస్పీ



తనిఖీ పర్యవేక్షిస్తున్న డీఎస్పీ - ప్రచార వాహనాల పత్రాలను పరిశీలిస్తున్న సీఐ విశ్వనాథరెడ్డి

కడప(క్రైం), మార్చి 30: ఎస్పీ అభిషేక్ మహంతి ఆదేశాల మేర శనివారం కడప డీఎస్పీ మాసూంబాషా నేతృత్వంలో సీఐలు, ఎస్సైలు, 200 మంది పైచిలుకు సిబ్బంది నగరంలో విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టారు. నగరంలోని అన్ని ముఖ్య కూడళ్లు నగర శివార్లలోని కూడళ్లు, బైపాస్ జంక్షన్ల వద్ద తనిఖీ చేశారు. పది రోజుల్లో ఎన్నికలు ఉండడంతో పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. ఇక రోజూ తనిఖీలు నిర్వహించేందుకు సమయాత్తమవుతున్నారు.

## రూ.5 లక్షల నగదు స్వాధీనం

వాహన తనిఖీల్లో రుజువులు లేని నగదును గుర్తించారు. పలు వాహనాల్లో తీసుకెళ్తున్న పలువురి నుంచి రూ.5లక్షల మేర నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.5లక్షల లోపు అయితే జిల్లా కమిటీ, అంతకు మించి ఉంటే ఆదాయ పన్ను శాఖకు అప్పగిస్తారు. డబ్బుకు సంబంధించి రుజువు చేసుకోవాల్సి ఉంటుంది.

## వాహనాల పత్రాలు పరిశీలన

అనుమతి లేకుండా ప్రచారం చేస్తున్న మూడు పార్టీల వాహనాలను, వాటి పత్రాలను పోలీసులు పరిశీలించారు. వాహన డ్రైవర్లు, నిర్వాహకుల అనుమతి గురించి అడిగి తెలుసుకున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కడపలో 30 పోలీసు యాక్టు అమలులో ఉందని, ఎన్నికల నియమావళి అమలు చేస్తున్నామని ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ మాసూంబాషా అన్నారు. నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యంగా ఎస్పీ ఆదేశాల మేర ముందుకెళ్తున్నామన్నారు. తనిఖీల్లో రుజువులేని రూ.5లక్షల నగదు, స్వాధీనం చేసుకున్నామని, మూడు పార్టీల వాహనాల పత్రాలను పరిశీలించామన్నారు. ర్యాలీలు చేసుకోవాలన్నా, వాహనాలద్వారా ప్రచారాలు చేసుకోవాలన్నా పోలీసు అనుమతి తప్పనిసరన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

# Photos of Deployment/ Fam-Ex Of RAF










सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।